సాక్షి 24|7

ఆదిలాబాద్ శుక్రవారం 26-8-2016

## వ్యాధుల పట్ల కొయ్యబొమ్మల నాటిక ప్రదర్శన

జైనూర్ : మూఢనమ్మకాల నిర్మూలన, వ్యాధుల నివారణ కోసం మం
డలంలోని రాశిమెట్ట, స్థానిక బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, బస్టాండ్
కూడలిలలో గురువారం మన ప్రాణం, మన ఆస్తి అంశాలపై కొయ్య బొమ్మ
ల నాటిక ప్రదర్శన నిర్వహించారు. స్ఫూర్తి థియేటర్ హైదరాబాద్ బృందం
ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రదర్శనలో మంత్రతంత్రాలు నమ్మకూ డదని,
పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని నాటిక ప్రదర్శనలో సూచించా రు.
కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో ఆత్రం బాస్కర్, బృందం పద్మిని, సోయం భీం
రావు, హెచ్‌కే పునేష్, కొడప గజానంద్, ప్రకాష్, పాఠశాల హెచ్‌ఎంలు
పార్వతిబాయి, గంగారాం, డాక్టర్ నాగేంద్ర, ఎస్పీహెచ్‌వో శ్రీనివాస్,
ఉపాధ్యాయులు పాల్గొన్నారు.